# కులాచార పరీక్ష

(1833)

(కవిచే సవరింపబడిన చివరి ముద్రణనుండి)

ఓ జనులారా! క్రైస్తవులు జాతికి చెడిపోయినారని మీరు నిందింతురు. మంచిది అలాగైతే క్రైస్తవుడనైన నేను మీ జాతి మర్యాదల యొక్క వివరము ఈ పుస్తకములో వ్రాసి మీకు అగపరచుచున్నాను. ఇది మీరు బాగాచదివి దీని భావమును గ్రహించవలెనని మిమ్ము వేడుకొంటున్నాను.

ప్రియమైన స్నేహితులారా! దేవుని గ్రంథమందు చెప్పబడిన విధమేమంటే ప్రపంచ సృష్టికాలమందు పరాత్పరుడైన దేవుడు ఆదామను పేరుగల ఆదిపురుషుని హవ్వఅను పేరుగల ఆది స్త్రీని ఈ యిద్దరిని మాత్రమే కలుగ జేసెను. ఈ యిద్దరి సంతానమే క్రమక్రమముగా పెరిగి ఈ లోకమందుండు సకల మనుష్యులును అయినారు. మరిన్ని దేవుడు ఏకరక్తముచేతనే నరజాతి నంతటిని కలుగజేసి వారివారి కాలములకును నివాస స్థానములకును పరిమాణమును నిర్ణయించినాడని దేవుని గ్రంథమందు వ్రాయబడియున్నది. కనుక దేవుడు తనమహిమను అగపరచు నిమిత్తము స్త్రీ, పురుషులకు బేధమైన ముఖ స్వరూపములను అనేక భేధములైన కంఠస్వరములును కలుగజేసినాడు. ఇంతేగాని తతిమ్మా అవయవముల యందైనను ఇంద్రియములందైనను రక్తమాంసాదుల యందైనను బేధము ఎంతమాత్రమును ఉంచలేదు.

ఆది స్త్రీ పురుషులు పుట్టించబడినప్పుడు వారు పాపము లేక పరిశుద్ధులై యుండిరి. అయితే వారు సాతాను యొక్క కపటోపాయ తంత్రములవల్ల దేవభక్తి విడిచి తమ సృష్టికర్త యొక్క ఆజ్ఞలను మీరి తమ యిష్టము చొప్పున జరిగించుటవల్ల పాపులైరి. వారి సంతానమైన మనమందరమును పాపులమై యున్నాము. ఈ పాపము పరిహరించుటకు దేవుడే అవతారమెత్తి క్రీస్తు అనుపేరుతో ఈ

లోకములోకి వచ్చి ప్రాయశ్చిత్తము చేసియున్నాడు. ఇందుల వివరము ముందుకు తెలియచేయ బోవుచున్నాను. ఇప్పుడు మీరు ఏర్పరచుకొనియున్న జాతి బేధములను గురించి వివరించెదను. ఏలాగంటే, మీరు నరజాతికి కొన్నిపేర్లుపెట్టి అందులో కొన్ని జాతులు ఘనమైనవని కొన్ని నీచమైనవని, యెక్కువ కులము వాని అన్నము తక్కువ కులమువాడు తినవచ్చునని, తక్కువ కులము వాని అన్నము ఎక్కువ కులమువాడు తినకూడదని, అవశాత్తుగా తింటే వానిజాతి పోవునని, మరియు ఎక్కువ కులమువాడు తక్కువవాని ముట్టకూడదని, ఒకవేళ ముట్టితే స్నానముచేసి వస్త్రములు తడిపినంత మాత్రముచేత దోషము పోవునని, యిటువంటి అనేక మర్యాదలు కల్పించుకొని ఈ దేశస్థులయిన మీరందరును మిక్కిలి జ్ఞాన విరోధముగా ప్రవర్తించుచున్నారు. మరియును మీరు క్రీస్తు మతముచేత కులము చెడిపోవునంటున్నారు. మంచిది. మొదట మీది ఏమికులము? ఎందువల్ల పుట్టినారు? ఏ సంబంధులై యున్నారు? విచారించి చూడగా రక్తమాంస సంబంధమైన మీ శరీరములకు కులములేదాయెను, మీ శరీరములోనున్న జీవములకు కులములేదాయెను. అయితే మీకులములు మరి దేనిని అనుసరించి యున్నవి? మీరు పుట్టకమునుపు ఏమి కులమువారై యుంటిరి? చచ్చిన తరువాత ఏమి కులమువారవుదురు? వీటిని తెలియజాలక ఈ మధ్యకాలములో మీకు మీరు కులములు కల్పించుకొనుట న్యాయమా? ఓ జనులారా! మీ జాతులు ఏకారణమువల్ల కల్పించబడ్డవో ఆదియు మీరు బాహ్యమందు నిషేధించిన ఆచారములను అంతరంగమందు రహస్యముగా అంగీకరించుటయు మీ అజ్ఞానపు అనాచారములన్నిటిని ఈ పుస్తకమువల్ల తేటగా తెలియపరచుచున్నాను. గనుక నాయందు కోపముంచక పక్షపాతబుద్ధి లేక ఆలోచనలోకి తెచ్చి చిత్తగించండి. మీ కులములన్నీ మీ ఉదరపోషణ నిమిత్తమైన వ్యవహార కార్యములను అనుసరించి యున్నవేగాని మరియేమి లేదు. ఏలాగంటే, యనాది షట్కర్మముల చేత బ్రాహ్మణ

కులమనియు, రాజ్యపరిపాలన చేత క్షత్రియ కులమనియు, వాణిజ్య వృత్తిచేత కోమటికుల మనియు, వ్యవసాయ సేవకాది వృత్తులవల్ల శూద్రకులమనియు, ఆయుధోప జీవులవుట వల్ల తెలగాల కులమనియు, క్షౌరకర్మవల్ల మంగలి కులమనియు, రజక వృత్తివల్ల చాకలికులమనియు, స్వర్ణకార వృత్తివల్ల కంసాలి కులమనియు, లిఖికారవృత్తివల్ల కరణపు కులమనియు ఈ మొదలైన అనేక కులములు తమ తమ వృత్తులకు అనుసరణములైన పేర్లు మీరే నిర్ణయించుకొన్నారా? లేక మీ దేవుండ్లు నియమించినారా? చెప్పండి. అయిన నిందుకు మీరు ఒక మిషకల్పనచేసి మీ శాస్త్రములలో అష్టాదశవర్ణములను నిర్ణయమున్నది గనుక ఆ ప్రకారముగా కులములు ఏర్పరచబడ్డవని పలుకుదురు. మీలో పద్దెనిమిది కులములే నిజమైయుంటే ఆ చొప్పున నిలుకడలేక అనేక కులములు సంకరమైయుండుట యేల సంభవించును? ఇదిగాక మొదట బ్రాహ్మణకులము ఒకటే గదా. ఇప్పుడు వైదికులు, నియోగులు, వ్యాపారులు, వెలనాట్లు, కరణకమ్మలు, ఈ మొదలైన అనేక బ్రాహ్మణ కులములు ఎక్కడనుంచి కలిగెను? మరియు మొదట క్షత్రియకులము ఒక్కటేగదా. ఇప్పుడు అశ్వపతులు, గజపతులు, గంగవంశస్థులు, రాయులు, దేవులు, సింగులు, శూరులు ఈ మొదలైన అనేక క్షత్రియకులములు ఎక్కడనుంచి వచ్చెను? మరియును మొదట కోమటికులము ఒక్కటేగదా. ఇప్పుడు గౌర కోమట్లు, కళింగ కోమట్లు, భేరి కోమట్లు ఈ మొదలైన కోమటి కులములు ఎక్కడనుంచి వచ్చెను? కరణపు కులములో శ్రిష్ఠకరణములు, మజ్జులకరణములు, దుబ్బై కరణములని యున్నారు. తెలగాలలో మున్నూరు కులము లని చెప్పుకొందురు. ఈ చొప్పున క్రమ క్రమముగా పదునెనిమిది కులములనుననవవి పద్దెనిమిది వందలకంటె అధికముగా నుండవచ్చును.

ఓ జనులారా? అనేక కులములున్నవని మీ శాస్త్ర ములే చెప్పినవా? లేక వ్యభిచార సంకరదోషమువల్ల అప్పటప్పటికి మీరే వృద్ధి పొందించుచున్నారా? ఇది మీరు బాగా ఆలోచనచేసి చూడండి.

## ఉత్కళభాషలో ఉన్న పొడుపుడు కథ యొక్క తర్జుమా

తల్లి చాకలిది, తండ్రి కజ్జపువాడు, కొడుకు మంగలి, కోడలు దొమ్మరిది యిటువంటి వారి యింటికి తపసి అతిథిగా వచ్చెనుగదా, ఇతనికి ఏలాగు తిండి యిత్తుమని ఇంటివారు ఆలోచించుచుండగా ఆ అతిథి అన్నమాట.

నేను పూర్వమందు రాజుగారి గుఱ్ఱములకు గడ్డివేసే ఘాసిని; జీతముకానక అయితిని సన్యాసిని. ఎటువంటి వారి యింటికి అటువంటి సన్యాసే వచ్చెను గనుక వండండి తిందాము కూర్చుండి.

కాబట్టి ఎందుకు పనికిరాని ఈ కులములు ఈలాగు సంకరమై యున్నవని తెలుసుకోవచ్చును.

అయితే ఇన్ని కులములుగల మీరందరు బాహ్యమునకు మాత్రమే అజ్ఞానముచేత, వానిది ఒక కులము, వీనిది ఒక కులము, నాది యొక కులమని బేధములు చెప్పడము మాత్రమే కానని లోలోపల అన్ని కులముల గలవారును ఏకముగానే యున్నారు. అయితే యీలాగున ఏకముగా నుండుట తెలియక పిశాచి యొక్కమాయకు లోబడి చూడనేరని మీ మనోనేత్రములకు ఈ పుస్తకమును దివ్యాంజనములచేత నిర్మలముగా అగుపడునట్లు చెప్పుచున్నాను వినండి.

మీలో అనేక కులమువారు మాలవాని ముట్టితే స్నానము చేయడము విధియని చెప్పుదురు. అయితే మీ శాస్త్రములలో, చెప్పియున్న విధులన్ని జరిగించుకోవలసినదా? లేక కొన్నిటిని విడిచి యీ యొక్క విధిమాత్రమే జరిగించవలసినదా? చెప్పండి. ఎందుకంటే రుక్మాంగద చరిత్ర అను మీ గ్రంథములో కాలయముడు బ్రహ్మతో పలికిన వాక్యము వినండి.

## పద్యము

ఉ॥ శ్వాసము కోడి జేడి వ్యభిచారి న నామికు
నూరబంది ముట్టైనసతిన్ సురావుని నిజాన్వయ
దూరు నశౌచు సూతకున్ బీనుగ నెల్క గార్ధ
భము పిల్లిని మౌనరి నంటినప్పుడే స్నానము
సేయడా ఖలునజప్రముద్రోయగ లేదు వానలన్

అర్థము-కుక్కను, కోడిని, బానిసను, వ్యభిచారిని, ప్రతిష్ఠహీనుని, ఊరబడంని, ముట్టయిన స్త్రీని, సురాపానముచేసిన వానిని, కులదూరుని, అశుచియైన వానిని, సూతకుని, పీనుగను, ఎలుకను, గాడిదను, పిల్లిని, అబద్ధికుని ఈ చెప్పబడినవాటిని ముట్టుకొని యెవడు స్నానము చేయడో ఆ పాపాత్ముని ఎల్లప్పుడు వానలో త్రోయించలేదని బ్రహ్మతో యముడు పిర్యాదుచేసెనని వ్రాసి యున్నది. అయితే ఈ చెప్పబడినవ్వాట్లను అన్నిటిని మీరు ముట్టు కొంటున్నారు కారా, ముట్టుకొన్న తరువాతను స్నానము చేస్తున్నారా? ఎంతమాత్రము లేదు. అయితే ఓ జనులారా! ఒక్క మాలవాని ముట్టుకొన్నంత మాత్రము చేత స్నానము చేయవలసినదని మీరు ఏలాగు చెప్పగలరు? అయ్యో కపటస్థులారా? ఏ జాతివాండ్ల వైపుచూచి మీ గురువులు-ముట్టకూడదు అషుంటా పో, పొమ్మని తరుముదురో అటువంటి మాలవాండ్లకును మీ గురువులైనవారికిని ఏకత్వముగా జరిగే రహస్య కార్యములను నేను మీకు తెలియజెప్పెదను వినండి. వైష్ణవులు మాలవాండ్లకు వైష్ణవము ఇచ్చునప్పుడు ముందుగా వాండ్లను ముట్టుకొని చెవిలో మంత్రము చెప్పి వాండ్ల భుజములమీద ముద్రలను వేసి తరువాత వాండ్లతో గూడి శేష శేషి సంబంధమని ఏకపాత్రలో కలసి తినవలెను. ఆ తరువాత మాలవాండ్ల స్త్రీలను సహా దాసురాండ్లనుగా చేసుకొని వారితో కొన్ని-చెడ్డకార్యములు జరిగింతురు.

అట్టి సమయములో గురువులు జరిగించు బహు దుష్టమైన అసహ్య కార్యములు వ్రాయకూడదు. వ్రాసినట్లయితే ఈ పుస్తకము అపవిత్రమౌను. ఆమిధున కైకంర్యమను చెడ్డకార్యమును గురించి మీలో కొందరు అనుభవశాలురు ఎరిగియుందురు గనుక వాటిని తెలుసుకోవచ్చును. మరియును వైష్ణవము పుచ్చుకొనేవారికి శరీర సంబంధమైన అష్ఠరంధ్రముల వల్లను తీయబడిన హేయవస్తువులు అష్ఠపూర్తులని చెప్పి తినిపింతురు. ఈ ప్రకారముగా వారందరు ఏకీభవించెటప్పుడు మీ గురువైన వైష్ణవుల కులము ఉండెనో పోయెనో మీరే విచారించండి. ఇదిగాక మరికొందరు వైష్ణవులు ప్రజల సంసారములు అపహరించేటందుకు దేశాంతరము వెళ్ళి తగిన శిష్యుని యింటియొద్ద ప్రవేశించి నానాజాతులుగల తమ శిష్యులను పిలచి అందులో తగిన వారిని చేర్చుకొని ఒక కాలమందు రహస్యముగా తలుపులు బిగించుకొని తమ పురాణములలో నిషేధించబడిన ద్వయవస్తువు లనబడు కోడిమాంసము, కల్లు ఇంకా కొన్ని భక్ష్యములతో అందరునుకూడి యేకముగా తిని తాగుదరు. అప్పుడు పాడే తిరునామలు ఏమంటే,

కులగోత్రములు రెండుకోసి వేసే దిపుడే
కులపతి దాసులతో కూడి యాడే దిపుడే
ఇపుడే ముక్తుడు గావలెను.
ఆచార్యులచే నిపుడే ముక్తుడు గావలెను.

ఈ భావముగల పాటలు పాడిన తరువాత ఎవరియింటికి వారుపోయి తమ తమ కులములను వేరు వేరుగా చెప్పు కొందురు. ఓ మాయజనులారా? ఆ రహస్యమైన స్థలమందు మీరందరు ఏకీభవించి తిని త్రాగేటప్పుడు మీ కులము లేమై పోయెను? మధుపాన పరవశమైన మీ భక్తిచేత మీ కులములమీద మీకు

జ్ఞాపకము లేకపోయెనేమో? మీ గురువులు మీరు లోలోపల సకలమైన అమర్యాద కార్యములు చేయుచు క్రైస్తవులు మాత్రము జాతికి చెడిపోయినారని తిరస్కరించుటకు మీ యందు ఏమి అతిశయము కలిగియున్నది?

ఓ జనులారా! మీ గురువులైన బ్రాహ్మణులు మీకు ఉపదేశించు తంత్రబోధలు వారు జరిగించు అనాచారములు ఈ గ్రంథమందు మీకు తెలియచేయుచున్నందుకు నా యందు కోపముంచక మీ మతవిరోధ బుద్ధిచేత సత్యమును పరిహరింపక సావధాన బుద్ధితో చిత్తగించండి.

హిందూ దేశస్థులైన మీలో సమస్త కులములకంటే బ్రాహ్మణకులము ఎక్కువదని తలంచి వారికి నమస్కారము చేసి అర్ఘ్యపాద్యాది విధులచేత పూజించుచున్నారు. అయితే నేమాయెను? మీరు ఈ గ్రంథమును సొంతముగా చదివిన తరువాత బ్రాహ్మణకులము అన్ని కులములకంటే ఎక్కువగా నుండునో సరిగా నుండునో తక్కువగా నుండునో అది మీరు బోధపరచుకొని అటుపిమ్మట మీ చిత్తానుసారముగా చేయవచ్చును.

ఆదియందు సృష్టికర్త మనుష్యులను నాలుగుజాతులుగా కలుగజేసినాడని బ్రాహ్మణులు చెప్పుచున్నారు.

బ్రహ్మ తనముఖమువల్ల బ్రాహ్మణులకును, భుజమువల్ల క్షత్రియులను, తొడలవల్ల వైశ్యులను, పాదములవల్ల శూద్రులను సృష్టించెనని భాగవతము మొదలగు పురాణములయందు వ్రాయబడియున్నదని చెప్పుచున్నారు. మొగమునందు పుట్టినంత మాత్రముచేత తక్కిన మూడు కులమువారికంటే బ్రాహ్మణులు తామే ఘనమైన కులము గలవారమనియు, తామే వేదాభ్యాసము చేయవలెను గాని తక్కినవారు చేయకూడదనియు అనాచారపు కార్యములు చేసినప్పటికి తామే ఘనులమనియు తక్కినవారు నీచులనియు తాము హెచ్చుగా

ఉండుటకు తగిన గ్రంథములను కల్పన చేసుకొని తమ మాయ తంత్రోపదేశమువల్ల ఇతర కులస్థులను ఇహాపర సుఖములను అనుభవించనియ్యకపోవుట తమ ఉదరపోషణ కొరకు చేయుతంత్రమే గాని దేవానుగ్రహము పొందుటకు ఒకటైనను లేదు.

మంచిది, తమకులము హెచ్చుచేసుకొని తతిమ్మాకులములన్నితక్కువయని చెప్పుదురు అయితే నేమాయెను? మొదట ఈ నాలుగు కులములను కలుగజేసిన బ్రహ్మయేమి కులమువాడు? అతడు దేవుడైనందువల్ల కులము లేదంటిరా అతనికి లేని కులము మీకు ఎక్కడనుంచి వచ్చెను? బ్రహ్మ ఒక్క కులముగలవాడైతే ఆయనకు పుట్టిన నలుగురు కొడుకులు నాలుగు కులములు ఏలాగు అవుతారు? ఇందుకు దృష్టాంతముగా ఒక పనసచెట్టుకు మొదటనుంచి చివరపర్యంతము నాలుగు కాయలు కాసినట్లయితే నాలుగును పనసకాయలే అందురా? లేక వేరేవేరే జాతిగలవని చెప్పుదురా? అలాగు అనలేరు. ఒక తండ్రికి పుట్టిన కొడుకులు వేరేవేరే కులములు ఎన్నటికి కాబోరు. మీరును అలాగు ఎన్నటికి చేయజాలరు. మరియును పాదమందు పుట్టినవారికి శూద్రత్వము కలుగునని మీరు చెప్పే పక్షమందు బ్రహ్మయొక్క పాదాంగుష్ట మందు పుట్టిన దక్షునికిని విష్ణుపాదమందు పుట్టిన గంగకును కేవలము శూద్రత్వము కలిగెను గదా. అలాగైతే దక్షుని సంతతిని గంగను బ్రాహ్మణులు ముట్టకూడదు. ఇదిగాక బ్రహ్మకు బ్రాహ్మణులు సాష్టాంగ నమస్కారములు చేయునప్పుడు ముఖమునకు చేతురా? లేక పాదములకు చేతురా? మీరే విచారించండి. మరియును శూద్రత్వముగల గంగను శివుడు తన జటాజూటమందు ధరించుకొనును. శూద్రత్వముగల దక్షుని కుమార్తెను ఆ శివుడే తన భార్యగా చేసుకొనెను. శివునికంటె బ్రాహ్మణులు ఘనులైయున్నారా? ఓ వెర్రిపట్టిన జనులారా? న్యాయము తెలిసియు తెలియకుండునట్లుగా కన్నులు మూసుకొనియున్న మీకు ఎవరు బోధించగలరు? ఇంకా వినండి, ఊర్వశి

జ్ఞాపకము లేకపోయెనేమో? మీ గురువులు మీరు లోలోపల సకలమైన అమర్యాద కార్యములు చేయుచు క్రైస్తవులు మాత్రము జాతికి చెడిపోయినారని తిరస్కరించుటకు మీ యందు ఏమి అతిశయము కలిగియున్నది?

ఓ జనులారా! మీ గురువులైన బ్రాహ్మణులు మీకు ఉపదేశించు తంత్రబోధలు వారు జరిగించు అనాచారములు ఈ గ్రంథమందు మీకు తెలియచేయుచున్నందుకు నా యందు కోపముంచక మీ మతవిరోధ బుద్ధిచేత సత్యమును పరిహరింపక సావధాన బుద్ధితో చిత్తగించండి.

హిందూ దేశస్థులైన మీలో సమస్త కులములకంటే బ్రాహ్మణకులము ఎక్కువదని తలంచి వారికి నమస్కారము చేసి ఆర్ఘ్యపాద్యాది విధులచేత పూజించుచున్నారు. అయితే నేమాయెను? మీరు ఈ గ్రంథమును సొంతముగా చదివిన తరువాత బ్రాహ్మణకులము అన్ని కులములకంటే ఎక్కువగా నుండునో సరిగా నుండునో తక్కువగా నుండునో అది మీరు బోధపరచుకొని అటుపిమ్మట మీ చిత్తానుసారముగా చేయవచ్చును.

ఆదియందు సృష్టికర్త మనుష్యులను నాలుగుజాతులుగా కలుగజేసినాడని బ్రాహ్మణులు చెప్పుచున్నారు.

బ్రహ్మ తనముఖమువల్ల బ్రాహ్మణులకును, భుజమువల్ల క్షత్రియులను, తొడలవల్ల వైశ్యులను, పాదములవల్ల శూద్రులను సృష్టించెనని భాగవతము మొదలగు పురాణములయందు వ్రాయబడియున్నదని చెప్పుచున్నారు. మొగమునందు పుట్టినంత మాత్రముచేత తక్కిన మూడు కులమువారికంటే బ్రాహ్మణులు తామే ఘనమైన కులము గలవారమనియు, తామే వేదాభ్యాసము చేయవలెను గాని తక్కినవారు చేయకూడదనియు అనాచారపు కార్యములు చేసినప్పటికి తామే ఘనులమనియు తక్కినవారు నీచులనియు తాము హెచ్చుగా

గర్భమందు పుట్టిన వశిష్టుడును, మండూక గర్భమందు పుట్టిన మాండవ్యుడును గార్ధబమునకు పుట్టిన గార్గేయుడును చిలుకయందు పుట్టిన శుకుడును ఈ మొదలైనవారిని ఏమి కులమువారని నిర్ణయించినారో తెలుసుకొనవచ్చును. బ్రహ్మముఖమందు పుట్టిన ఆది బ్రాహ్మణులవలె తాము ను ముఖ మందు పుట్టక యితర జనులు పుట్టినట్లుగానే యెందుచేత పుట్టుచున్నారు? శూద్రులు నీచులని చెప్పి యిప్పుడు వారివలెనే శూద్ర స్త్రీవల్ల పుట్టిన తమకు ఏమి కులము ఏర్పరచుకొన్నారో వారే తెలుసుకొనవచ్చును. ఇదియుగాక పూర్వులు ముఖమందు పుట్టినట్లు, ఇప్పుడు కలియుగమవుటచేత అలాగు జరగనేరదని చెప్పు పక్షమందు పూర్వపు కులములలోనే ఘన నీచతలు గలిగెనని చెప్పవలెను గాని ఇప్పుడు కలవని చెప్పగూడదు. ఎందుకంటే సమస్తకులస్థులను ఒక్క విధముగానే పుట్టుచున్నారు. గనుక అందరు ఒక్క కులముయొక్క మూలము ఏరీతిగా నున్నదో ఈపద్యమువల్ల మీరు చక్కగా తెలుసుకొనవచ్చును. ఏలాగంటే,

గీ. తల్లి యూర్వశి లంజె తనయాలి మాదిగె
తాను బ్రాహ్మడయ్యె ధర వశిష్ఠ
తపముచే విప్రుండు తర్కింప కులమేది ॥విశ్వ॥

అర్థము. తల్లి సానిది, పెండ్లాము మాదిగెది. వశిష్ఠుడనే ఋషి తాను బ్రాహ్మణుడాయెను. అతని సంబంధమైన కులముగల బ్రాహ్మణులను ఎంత గొప్ప కులము వారని చెప్పవచ్చును? మరియు,

గీ. ఉత్పత్తి శూద్రుండు ఉత్తమోత్తముడెట్లు
తల్లి శూద్రురాలు తలచిచూడ
నాలిశూద్రురాలు అతడెట్టిబాపడో ॥విశ్వ॥

మనుష్యులుకూడా యెక్కువైన బ్రాహ్మణ కర్మలు చేయుచున్నారు. గనుక వారందరు బ్రాహ్మణుల కంటే శ్రేష్ఠులు కావచ్చును. హీనకులస్థులు గోమాంసమును భక్షించుటవల్ల వారిని చండాలురని మీరందురు. అందుకు ప్రత్యుత్తరము. పశువు మాంసము మాత్రము తినుటవల్ల నీచజాతి అయ్యేపక్షమందు మీరందరును కొవ్వు అయిన గోరసము పాలు మొదలైనవాటిని పానము చేతురు. మరిన్ని దాని పేడచేత మీ ఇండ్లు, దేవాలయములు అలికి పవిత్రము చేయుదురు. ఇంకా కొందరు గోమూత్రము పానముచేసితే ఆత్మ పవిత్రమవునని చెప్పుదురు. మరికొందరు ఆ పానమువల్ల కొన్ని రోగములు స్వస్థపరచుకొందురు. మరియు బ్రాహ్మలలో కొందరు ఏదైనా ఒక గొప్ప నేరము చేసినట్టయితే పేడముద్దలు భక్షించుట చేతనైనను లేక పేడ నీటిలో కలిపి త్రాగుట చేతనైనను ఆ పాపము పరిహారమగునని చెప్పుదురు. ఇదిగాక పశువుచర్మముచేత చేయబడ్డ సిద్దెలలో అనేక దినములనుంచి ఊరుచు ఉన్న నెయ్యి త్రాగుదురు. ఇంకా వాటి చర్మములు, ఎముకలు మీకు అనేక కార్యములకు అక్కరకు వస్తున్నవి. .కాబట్టి మాంసము మాత్రము తిన్నా దాని కడుపులో నున్నదంతయు భక్షించిన మీకు ఏమి కులము కలుగవచ్చునో విచారించండి. ఓ జనులారా! ఇందుకు దృష్టాంతముగా మీలో ఒక బుద్ధిమంతుడు వ్రాసిన పద్యము చూడండి.

గీ. మాలమాంసముదిను మరి సర్వజనులెల్ల
కొవ్వుదిందు రొక్క కులముగాదె
కులములెల్ల నొక్క కులమనే తెలియుడి ॥విశ్వ॥

అర్థము. మాలవాడు గోమాంసము దినును. తతిమ్మావారందరు దాని కొవ్వు తిందురు గనుక అందరు ఒక్క కులమువారై యున్నారేగాని కులభేధములు ఎంతమాత్రము లేవనని వ్రాసియున్నాడు. కాబట్టి మాలవాడు మాంసము తిన్నంత

మాత్రముచేత హీనకులమువాడని మీరు ఏలాగు చెప్పగలరు? ఇందును గురించి మరియొక దృష్టాంతము చెప్పవచ్చును. ఏలాగంటే నీతిలేని బ్రాహ్మణునికంటే నీతిగల చండాలుడు అధికుడని మీ భాగవతశాస్త్రము నందలి సప్తమస్కంధములో ప్రహ్లాదుడు చెప్పియున్నాడు. మీరు బుద్ధిమంతులై ఈ దిగువను వ్రాసిన పద్యమువల్ల తెలుసుకోనండి.

మ. అమలజ్ఞాన సధాన ధర్మరతి సత్య క్షాంతి నిర్మత్సర
త్వములన్యజ్ఞ తపోనసూయలగడుం దర్పించుధాత్రిసురో
త్తమకంటెస్ట్వపచుండు ముఖీడు మనోర్థ ప్రాణవాక్మము
ల్సమత నిన్ను భజించెనేని భగవత్సంతోషకుండా తుదిన్

అర్థము. నిర్మజ్ఞానము, దానధర్మములు, సత్యము సహింపు, నిర్మాత్సర్యము, యజ్ఞము తపస్సు ఈ మొదలైన ఉత్తమకార్య గుణములులేని బ్రాహ్మణుని కంటె మనోవాక్కాయ క్రియలయందు భక్తి గలిగి కుక్క మాంసము తినే చండాలుడు శ్రేష్ఠమయిన కులముగలవాడని చెప్పియున్నది. మరియు వజ్రసూచి యను గ్రంధమందు చెప్పబడిన విధము వినండి.

**శ్లోకము**

సత్యం బ్రహ్మ తపో బ్రహ్మ! బ్రహ్మం చేంద్రియ విగ్రహః
సర్వభూతే దయా బ్రహ్మ! ఏతద్బ్రాహ్మలక్షణం

**శ్లోకము**

సత్యంనాస్తి తపోనానాస్తి! నాస్తి చేంద్రియ విగ్రః
సర్వభూతే దయానాస్తి! ఏతచ్చండాల లక్షణం

ఈ రెండు శ్లోకముల అర్థము. సత్యము, తపము, ఇంద్రియ నిగ్రహము, సర్వజీవుల యెడల దయారసము ఇవి బ్రాహ్మణ లక్షణములు. ఇవి లేనివాడు చండాలుడని

చెప్పబడియున్నది. కాగా ఈ పైన వ్రాసిన పద్య, శ్లోకములవల్ల ఇప్పటి బ్రాహ్మణులందరును ఎంత యెక్కువ కులమువారై యున్నారో మీరే విచారించండి. ఈ దేశములోనుండు అన్ని కులములలో బ్రాహ్మణులును, వైష్ణవులును ఎక్కువ కులమువారై గురువు లనిపించుకొని యున్నారుగదా? అయితే ఈ మొదటి రెండు గొప్ప కులములే ఈ ప్రకారముగా దుర్గంధముగల మైల వస్త్రము వలె చెడిపోయి యున్నప్పుడు వారి యొద్ద తిని వారి కాళ్ళు కడిగిన నీళ్ళు త్రాగి తలమీద జల్లుకొను మీరు ఎంత శుభ్రమైనవారై యుండవచ్చునో జ్ఞానదృష్టిచేత కన్నుతెరచి చూడండి.

ఇదిగాక మీరందరును కూడుకొని జగన్నాథమనే స్థలమునకుపోయి అది దివ్య క్షేత్రమని చెప్పి అక్కడ కంపుపట్టియున్న కూడు మహాప్రసాదమని చెప్పుకొనుచు అది పెంకులో వేసుకొని అన్ని కులములవారును ఏక ముగా ఒకచోట కూర్చుండి తిందురు. అప్పుడు మీ కులములు ఏమైపోయెను. అబ్బా! అలాగున అనవచ్చునా! అది మహత్తుగల శ్రీ మహాప్రసాదమును స్వామికి భోగ మైనదియు గనుక మేమందరము కూడి తినవచ్చును. అందువల్ల మా కులములు పోవని మీరు అందురు. అందుకు ప్రత్యుత్తరమేమంటే అది మహత్తుగల మహా ప్రసాదమనుటకు దానియందు ఏమి ఆశ్చర్యమున్నదో చెప్పండి. అహా! వెర్రి బుద్ధిగల జనులారా! విచారించండి. జగన్నాథములో కోవెల నాలుగు పార్శ్వములయందు యాత్రస్థుల మైల దుర్గంధముగల గత్తర మీలోకొందరు చూచే యుందురు. అయితే ఆ గత్తరమీద వాలిన యీఁగలు మీరు చెప్పెడి ఆ మహా ప్రసాదము ఉండు కుండలమీద ఝుమ్మని ఎడ తెరిపి లేకుండా మూఁగి యున్నప్పుడు వాటి రెక్కలైనా కాళ్ళయినా తెగిపోవుచు ఉండును. అది మహత్తుగల శ్రీ మహా ప్రసాదమని యేలాగు చెప్పవచ్చును? అయ్యో కేవల దుర్గంధమేకాక మరియే మహత్తును లేదు. అది పరిశుభ్రమయిన ప్రసాదము గనుక దాని నిందించి తినకపోయిన పక్షమందు కన్నులుపోవునని మీ గురువులైన బ్రాహ్మణులు మీకు

అబద్ధములు చెప్పి మీలో నుండు నానా సంకరజాతివారు ఒక్కటిగానే కలిపి తినవలెనని చెప్పితె మీరది నమ్మి తింటున్నారు. ఓ ప్రజలారా! యిటువంటి అబద్ధములు నమ్మవచ్చునా? అది సత్యమైన ప్రసాదమైతే మీ దుర్గుణములను అజ్ఞానములను పోగొట్టి జ్ఞానమును, సత్యమును మరచి మర్యాదను కలుగజేయవలెను. మరియు నిందించినవారి కన్నులు పోవుననేది నిజమయ్యే పక్షమందు అది మహాప్రసాదమని నమ్మి తిను గుడ్డివాండ్లకు మునుపటివలెనే మంచి కన్నులు కలుగవలెనుగదా. మరియు అటువంటి శ్రీ మహా ప్రసాదము మీరు తిన్నందువల్ల జరా మరణవయోనష్టములు లేక క్షుత్పిపాసాదులును లేకయుంటే అది నిజమైన మహత్తుగల ప్రసాదమని నమ్మవచ్చును. అట్లాగుగాక అది శీఘ్రముగా జీర్ణమైపోయి ఎప్పటివలెనే క్షుత్పిపాసలు కలుగుటచేత అది ఎప్పటకి అపవిత్రము కాదనియు మహత్తుగలదనియు చెప్పితే నమ్మవచ్చునా? మీ బుద్ధిని ఆలోచించండి. ఆ ప్రసాదముకంటె మీ యిండ్లయొద్ద సాధారణముగా వండుకొను అన్నము మిక్కిలి శుభ్రముగా నుండును. గనుక ఆ పులిసిన కూడైనను మహా ప్రసాదమనుటకు ఏ దృష్టాంతమైనను మీకు లేదు. ఇంతకూ జగన్నాథములో మీ కులములను పోగొట్టుచున్నారు కారా?

ఓ జనులారా! పాపమునే నిద్రనువిడిచి లెండి. యేసు క్రీస్తు అను సూర్యోదయమాయెను. మీ కన్నులు తెరచి దానిని చూచినట్లయితే ఆ వెలుగులో నడచేవారికి ఎంత సౌఖ్యము కలుగునో తెలుసుకొనగలరు. మీరందరు ఒక్క మనుష్యజాతియై యుండియు మీమీ స్వేచ్ఛలవల్ల అనేక జాతులు కల్పించుకొని ఒకని ఒకడు ఘననీచములుగా ఎంచుకొని నిరోధించుచు ఉండడము అజ్ఞానము కాదా? అందరి నిమిత్తము దేవుడు ఒక్క సూర్యుని, ఒక్క చంద్రుని, ఒక్క వర్షము, ఒక్కగాలి, ఒక్క భూమి, ఒక్క ధాన్యము, ఒక్క మార్గము, ఒక్క అగ్ని, ఒక్క అన్నము, ఒక్క వస్త్రము ఈ విధముగా ఒక్కొక్కటి మాత్రమే కలుగజేసినాడు గానీ

నీచకులములకు ఒకటిగాను గొప్పకులములకు మరియొకటిగాను వేరు వేరుగా ఏదియు సృష్టించలేదు. మనుష్యులు నీతిమార్గములందు నడచుకొంటే దేవునికి వారందరును ఒకటి గానే యుందురు. అయితే ఒక దేవునివల్ల పుట్టిన మీరందరును ఇన్ని విరుద్ధకులములు కల్పించుకోవచ్చునా? దేవుడు కలుగజేసిన జాతిబేధములు ఉన్నవి. అవి మీరు చూడవచ్చును. ఏలాగంటే, మెత్తటి భూమిపైన వర్షము కురిసి తీరిన తరువాత ఆ పదును భూమిమీద ఏనుగు, ఒంటె, గుఱ్ఱము, గాడిదె, పులి, పంది ఈ మొదలయిన జంతువులు వరుసగా నడచిపోయెను. ఇంకొకవైపున బ్రాహ్మణుడు, రాజు, కోమటి, శూద్రుడు, చాకలి, మంగలి యింకా కొన్ని జాతుల మనుష్యులు నడచిపోయిరి. అది పదునుగల భూమి గనుక అడుగులన్ని ప్రత్యేకముగా ఉన్నవి. జంతువులయొక్క అడుగులను పోల్చి ఆయా జాతులను విభజన చేయగలరు. అయితే రెండవవైపున నున్న మనుష్యుల అడుగులనుబట్టి అయా జాతులని విభజన చేయగలరా! లేదుగదా. మనుష్యులలో ఉద్యోగ బేధములేగాని జాతిబేధము కలదనని చెప్పుట వ్యర్థము. చూడండి, విషముగల సర్పమునకు కలిగిన పిల్లలన్నీ స్నేహముగా కూడియుండును. అయితే మనుష్య సంతతి యైన మీరందరు జాతి వైరబేధముతో నుండవచ్చునా? పాము పిల్లలకంటె మనుష్యుని పిల్లలు ఎంత చెడ్డవారై యున్నారు? అయ్యో జనులారా! అనేక పాపములకు హేతువై యున్న మీ కులాచార దుష్ట క్రియలను విడిచిపెట్టి యధార్థముగా దేవుని సంబంధులై యుండగలందుకు జగద్రక్షకుడైన యేసుక్రీస్తు నందు విశ్వాసులు కండి. ఎందుచేతనంటే ప్రభువైన యేసుక్రీస్తు పాపాత్ములను రక్షించుటకొరకు రమారమి రెండు వేల సంవత్సరముల క్రిందట పరలోకమునుండి దిగివచ్చి మనుష్యావతారము ఎత్తి ముప్పదిమూడు సంవత్సరములు ఈ భూమిమీద నివసించి యదార్థమైన రక్షణసువార్తను జనులకు బోధించెను. తరువాత పాపులకొరకై తన ప్రాణమును యాగముచేసి మరణమై సమాధిలో ఉంచబడి

తిరిగి మూడవదినమందు లేచి నలుబదిదినముల పర్యంతము భూమిమీద ఉండిన తన శిష్యులు లోకమంతట తిరిగి సకల జనులకు శుభ వర్తమానమును బోధించుటకు విశ్వసించువారికి స్నానమిచ్చుటను నియమించి వారిని ఆశీర్వదించి పరలోకము నకు ఎక్కివెళ్ళి దేవుని కుడిపార్శ్వమందు ఉన్నాడు. కాగా అది మొదలుకొని యిదివరకు ఆయన శిష్యులు క్రమక్రమముగా సకల దేశములయందు ఈ సువార్తను బోధించుచున్నారు. అందువల్ల అనేక జనులు ప్రభువైన క్రీస్తును విశ్వసించి మీద చెప్పిన కులాచారము మొదలైన సమస్త దుర్గుణములను త్రోసివేసి జ్ఞానస్నానమును పొంది పరిశుద్ధులై క్రైస్తవులనబడి యున్నారు.

కాబట్టి ఓ జనులారా! యిప్పుడు మీ పాపముల నిమిత్తము దేవుని న్యాయమైన కోపమునకు లోబడియున్నారు. గనుక సుఖమును పొందలేరు. మనుష్యులు తమ క్రియల వల్ల దేవుని దయను సంపాదించలేరు. పాపులు జపము, తపము, దానము, స్నానము మొదలైన కార్యములు ఎన్నిచేసినను వాటివల్ల పాపము తీరదు. ప్రయోజన మునులేదు. ప్రభువైన యేసుక్రీస్తు మీ క్షేమము కోరి తన పుణ్యఫలమును మీకు దయచేయుటకును మీ పాపఫల మును తాను పొందుటకును ఎంతో ప్రేమచేత తన్నుతాను ప్రాయశ్చిత్తముగా అర్పించుకొనెను. కాబట్టి పాపులు తమ పాపముల కొరకు పశ్చాత్తాపపడి యేసుక్రీస్తునందు నమ్మినట్లయితే వారి పాపములు పరిహారమై దేవుని దయను పొంది పరలోకభాగ్యము అనుభవింతురు. మరియు వారికి నిత్యజీవము ఇచ్చెదనని దేవుడు వాగ్దాత్తము చేసియున్నాడు. అందును గురించి ప్రభువైన యేసుక్రీస్తు చెప్పిన కారారు మాటలు వినండి. సదా ప్రయాసపడి భారము మోసుకొనియున్న వారలారా! మీరందరు నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతి కలుగచేతును. నా యొద్దకు వచ్చు వారెవరో వారిని నేను ఎంతమాత్రము త్రోలివేయనని చెప్పియున్నాడు. గనుక ప్రియమైన నా దేశస్థులారా! దేవునివల్ల స్థిరపరచబడినవి

మనుష్యులలో రెండు జాతులు మాత్రమే గలవు. అవి ఏమంటే దేవునిమాట నమ్మి క్రీస్తునందు విశ్వసించిన వారందరు మోక్షమునకు వెళ్ళుదురు. అది దైవజాతి అనబడును. రెండవది- కులాభిమానమును పాపమును విడువని వారందరు నరకాగ్నిలో త్రోయబడుదురు. అది సాతాను కులమనబడును. ఇంతేగాని మరి జాతిబేధములు మనుష్యులలో లేవు.

చెడిపోయిన సమస్త పాపులారా! క్రీస్తు ప్రభువువల్లనే పూర్ణమైన రక్షణా నందము పొందవచ్చును. గనుక ఆయన వైపు తిరగండి. ఆయన తన పరిశుద్ధాత్మ శక్తి వల్ల మీ హృదయములను నూతన పరచి తన మార్గమందు నడిపించి కడపట మిమ్ము తన పరలోక రాజ్యములో చేర్చుకొనును. అయితే మీరు ఈ గొప్ప రక్షణను అశ్రద్ధచేసిన యెడల దేవునికి శత్రువులని ఎంచబడి కఠినశిక్షకు పాత్రులవుదురు. ఎందుకనిన ప్రభువైన యేసుక్రీస్తు మహా మహిమగల పరాక్రమముతో మరల ఆకాశమునుంచి దిగివచ్చి మనుష్యుల నందరిని పునరుత్థానులను చేసి తన న్యాయపీఠము ఎదుట నిలువబెట్టి వారికి న్యాయము తీర్చును. అప్పుడు తమతమ కార్యఫలములను ప్రతివారును పొందుదురు.

## కీర్తన

రా-ఆసావేరి తా-త్రిపుట

మా యేసు క్రీస్తుని మరుగుగల్గెనురా

నాయాత్మ ఘనరక్షనగము కెక్కెనురా ॥మా యేసు॥

1. ముందు నాలో పాపములు చూడబడెరా
డెందము తానన్నిటిని ఒప్పుకొనెరా
అందుకై బలుదుఃఖ మాత్మ చెందెనురా
సందేహములు వీడు జాడ గన్గొనెరా ॥మా యేసు॥

2. సువిశేవబోధ నా చెవులాలించెనురా
యవివేక శాస్త్రోక్తులంటువీడెనురా
నవసత్క్రైవగోష్టి భువినాకబ్బెనురా
వివిధములగు వేల్పు ల్విషమైరిగదరా ॥మా యేసు॥

3. రాగద్వేషముల సంభ్రమ మెల్ల జెడెరా
మూగి బొమ్మలు పాదముల ద్రొక్కబడెరా
మోగమార్గములన్ని యోటికుండలురా
సాగు పాపపు బుద్ధి చతికిల్బబడెరా ॥మా యేసు॥

4. బాధ గురువులమోము ల్బహులజ్జపడెరా
గాధమంత్రములన్ని కడగండ్లెం చెడెరా
శోధించి నాయాత్మ శుద్ధి గోరెనురా
సాధించి ప్రభుక్రీస్తు శరణుజొచ్చెనురా ॥మా యేసు॥

5. మతిలోని లోతు మర్మముగానబడెరా
మితిలేని ఖలపాపమే నిండుకొనెరా
హితముగా తన జీవమిచ్చె క్రీస్తుడురా
మృతి రక్తమును పాపవితతి గొట్టెనురా ॥మా యేసు॥

6. కులగోత్ర మనుమాయ వల త్రాళ్ళుదెగెరా
బలవత్పిశాచ శృంఖలము విరగెనురా
సిలువమోసినవాని చిరసౌఖ్యోన్నతిరా
నెలవుగనాలోన నిలచియున్నదిరా ॥ మాయేసు॥

7. తనపోల్కె నొరులగన్గొన ప్రేపమయ్యెనురా
మనసు దేవునికి నర్పణసేయబడెరా
ఘనకృపాశాంతులు గొనెను నెమ్మదిరా
మనసుమార్పిడి మోక్ష మహిమగన్గొనెరా ॥మా యేసు॥

## కందపద్యము

నరకుల మొక్కటియైనను
బెరులు పెక్కయ్యె వాని బిరుదు లణంచన్
ఇరు తెగువల ఖడ్గంబిదె
పురుషోత్తమ దాసునికి ప్రభువు దయచేసెన్,



✓ Xerox